నమస్తే తెలంగాణ
నిపుణ III
Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీ పరీక్షల ప్రత్యేకం
గురువారం 26 అక్టోబర్ 2023


బర్మాలో ప్రజలకు హక్కులు కల్పించాలని పోరాడుతున్న సంస్థ?
నేషనల్ లీగ్ ఫర్ డెమోక్రసీ

1962లో బర్మాలో అధికారం చేజిక్కించుకున్న సైన్యాధికారి?
నెవిన్

మయన్మార్ స్వాతంత్ర్య పోరాట నాయకులు?
ఆంగ్‌సాన్

లిబియా తిరుగుబాటులో అమెరికా వంటి దేశాలు ఆసక్తి చూపించడానికి కారణం?
అక్కడి ముడి చమురు నిల్వలు

# బిస్మార్క్ ఏ సమస్య వల్ల డెన్మార్క్‌తో యుద్ధం చేశాడు?




1. ఇంగ్లండ్‌లో 1603లో ట్యూడర్ వంశం అంతమైన తర్వాత అధికారం చేపట్టిన వంశం?
1) బోర్బన్ వంశం 2) ఆరంజ్ వంశం
3) స్టువర్ట్ వంశం 4) హబ్స్ వంశం

2. 1949లో ఇంగ్లండ్‌లో ఉరితీసిన రాజు
1) మొదటి చార్లెస్ 2) మొదటి జేమ్స్
3) రెండో చార్లెస్ 4) రెండో జేమ్స్

3. ఇంగ్లండ్‌లో 1688లో ఏర్పడిన ప్రభుత్వ రంగం?
1) అధ్యక్ష తరహా ప్రజాస్వామ్యం
2) నియంతృత్వం
3) రాజ్యాంగబద్ధ రాచరికం
4) డైరెక్టరీ పాలన

4. ప్రాతినిధ్యం లేకుండా పన్నులు చెల్లించడం అనే నినాదం ఇచ్చినవారు?
1) ఇంగ్లండ్ ప్రజలు 2) ఫ్రెంచ్ ప్రజలు
3) జర్మనీ ప్రజలు
4) అమెరికా వలస ప్రజలు

5. 1775లో అమెరికా వలస ప్రజలపై యుద్ధం ప్రకటించిన ఇంగ్లండ్ రాజు?
1) రెండో జార్జ్ 2) మూడో జార్జ్
3) నాలుగో జార్జ్ 4) ఐదో జార్జ్

6. సోషల్ కాంట్రాక్ట్ అనే గ్రంథాన్ని రచించినది?
1) మాంటెస్క్యు 2) రూసో
3) జాన్‌లాక్ 4) టామ్ ఫెయిర్

7. ఫ్రాన్స్ జాతీయదినంగా జరుపుకొనే రోజు?
1) జూన్ 4 2) జూన్ 14
3) జూలై 4 4) జూలై 14

8. 1793-94 మధ్య ఫ్రాన్స్‌లో భీతావహ పాలనకు నేతృత్వం వహించినది?
1) బాంటన్ 2) లఫాయితే
3) నెపోలియన్ 4) రాబిస్పియర్

9. 1791 ఫ్రెంచి రాజ్యాంగం క్రియాశీలక పౌరులుగా ఎవరిని గుర్తించింది?
1) 25 సంవత్సరాలు పైబడి సంవత్సరానికి మూడు రోజులు కూలీ పన్ను చెల్లించే పురుషులు, మహిళలు
2) 25 సంవత్సరాలు పైబడి సంవత్సరానికి మూడు రోజులు కూలీపన్ను చెల్లించే పురుషులు
3) 25 సంవత్సరాలు పైబడి అక్షరాస్యులైన స్త్రీ, పురుషులు
4) 25 సంవత్సరాలు పైబడి అక్షరాస్యులైన పురుషులు

10. 1871లో ఫ్రాన్స్‌లో మూడో రిపబ్లిక్ ఎవరి నేతృత్వంలో ఏర్పడింది?
1) మూడో నెపోలియన్
2) లియోన్ గాంబెట్టా
3) లూయి ఫిలిప్
4) లూయీ బ్లాంక్

11. 19వ శతాబ్దం నాటికి ఇటలీ భాగాలు పాలకులను సరిగా జతపరచండి?
1) ఉత్తరప్రాంతం ఎ) పోప్
2) మధ్యప్రాంతం బి) హబ్స్ బర్గ్ వంశీయులు
3) సిసిలీ, నేపుల్స్ సి) బోర్బన్ వంశీయులు
1) 1-బి, 2-సి, 3-ఎ
2) 1-బి, 2-ఎ, 3-సి
3) 1-ఎ, 2-సి, 3-బి
4) 1-ఎ, 2-బి, 3-సి

12. ఇటలీ ఏకీకరణ సాధనలో ఎర్రచొక్కాల దళాన్ని స్థాపించినది?
1) కపూర్ 2) గారిబాల్డీ
3) మాజినీ 4) విక్టర్ ఇమ్మాన్యుయేల్

13. నెపోలియన్ 1799-1804 మధ్య ఫ్రాన్స్‌ను ఏ హోదాలో పరిపాలించారు?
1) మొదటి లెఫ్టినెంట్
2) మొదటి కాన్సల్
3) డైరెక్టర్ 4) ఛాన్సలర్

14. నెపోలియన్ వాటర్ లూ యుద్ధానంతరం మిత్ర దేశాలు ఏర్పాటు చేసిన వియన్నా సమావేశానికి అధ్యక్షత వహించినది?
1) టాలీరాండ్ 2) మెటర్నిక్
3) 10వ చార్లెస్ 4) లూయీ ఫిలిప్

15. ఫ్రాన్స్‌లో 1830 విప్లవం, 1848 విప్లవ కాలం నాటి పాలకులు వరుసగా
1) 18వ లూయీ,10వ చార్లెస్
2) 10వ చార్లెస్, లూయీ ఫిలిప్
3) లూయీ ఫిలిప్, మూడో నెపోలియన్
4) మూడో నెపోలియన్, లూయీ బ్లాంక్

16. జర్మన్ రాజ్యాలను కలిపి రైన్ కాన్ఫెడరేషన్ ఏర్పరిచి వారిలో జాతీయ భావాలు ఏర్పడటానికి కారకుడైనది?
1) బిస్మార్క్ 2) మూడో నెపోలియన్
3) నెపోలియన్ 4) విలియం కైజర్ -1

17. బిస్మార్క్ జర్మనీ ఏకీకరణ సాధించడానికి ఏ దేశంతో యుద్ధం చేయలేదు?
1) డెన్మార్క్ 2) ఫ్రాన్స్
3) రష్యా 4) ఆస్ట్రియా

18. ఫ్రాంకో ప్రష్యన్ యుద్ధంతో సంబంధం లేనిది?
1) స్పెయిన్ వారసత్వ సమస్య
2) ఎమ్స్ టెలిగ్రాం
3) ఫ్రాంక్ ఫర్ట్ సంధి
4) సెబాస్టోపోల్ యుద్ధం

19. ఫ్రాంకో ప్రష్యన్ యుద్ధంలో ఓటమి చెంది బందీగా చిక్కిన ఫ్రాన్స్ రాజు?
1) లూయీ ఫిలిప్ 2) 10వ చార్లెస్
3) 18వ లూయీ
4) మూడో నెపోలియన్

20. బిస్మార్క్ ఏ సమస్య వల్ల డెన్మార్క్‌తో యుద్ధం చేశాడు?
1) హూలిస్టీన్, స్లెష్‌విగ్
2) స్పెయిన్ వారసత్వ పోరాటం
3) నష్ట పరిహారం చెల్లింపు
4) వర్తక సుంకాల చెల్లింపు

21. ఫ్రాన్స్ అతివాదుల మేధావుల క్లబ్
1) జాకోబిన్ 2) బోల్షివిక్ క్లబ్
3) విప్లవ గణతంత్ర క్లబ్
4) జిరాండిస్టుల క్లబ్

22. నెపోలియన్ ఓటమి తర్వాత యూరోపియన్ రాజ్యాలు ఎక్కడ సమావేశమయ్యాయి?
1) లండన్ 2) పారిస్
3) వియన్నా 4) వెర్సయిల్స్

23. వియన్నా సమావేశం జరిగిన సంవత్సరం?
1) 1810 2) 1812
3) 1813 4) 1815

24. వియన్నా సమావేశానికి ఆతిథ్యమిచ్చినది?
1) మెటర్నిచ్ 2) టాలీలాండ్
3) 18వలూయీ
4) జార్ అలెగ్జాండర్-2

25. నెపోలియన్ పతనం తర్వాత ఫ్రాన్స్ సింహాసనం ఎవరికి లభించింది?
1) 16వ లూయీ 2) 17వ లూయీ
3) 18వ లూయీ 4) 10వ చార్లెస్

26. పదో చార్లెస్ ఏ విప్లవం వల్ల ఫ్రాన్స్ సింహాసనాన్ని వదులుకోవలసి వచ్చింది?
1) 1789 2) 1792
3) 1830 4) 1848

27. ఒట్టోమాన్ బిస్మార్క్ ఏ దేశ ఏకీకరణలో కీలక పాత్ర పోషించారు?
1) జర్మనీ 2) ఇటలీ
3) పోలాండ్ 4) రష్యా

28. ఒట్టోమాన్ బిస్మార్క్ ఏ దేశానికి ప్రధాన మంత్రిగా పనిచేశాడు?
1) సార్డీనియా 2) పీడ్మాంట్
3) ప్రష్యా 4) హూల్‌స్టీన్

29. బిస్మార్క్ ఏ దేశాన్ని ఓడించి జర్మనీ ఏకీకరణ సాధించాడు
1) ఆస్ట్రియా 2) డెన్మార్క్
3) ఫ్రాన్స్ 4) పై మూడు దేశాలను

30. జర్మనీ ఏకీకరణ సాధించిన కాలం?
1) 1859-1870 2) 1864-1871
3) 1850-1870 4) 1869-1880

31. ఇటలీ ఏకీకరణ సాధించిన కాలం?
1) 1859-1870
2) 1866-1871
3) 1815-1860
4) 1848-1870

32. జర్మనీ ఏకీకరణ పూర్తయిన సంవత్సరం?
1) 1869 2) 1870
3) 1871 4) 1872

33. ఐక్య జర్మనీ మొదటి రాజు?
1) మొదటి విలియం
2) రెండో విలియం
3) వాన్‌రూన్
4) నాలుగో విలియం

34. 19వ శతాబ్దంలో ఇటలీ రాజ్యాల సంఖ్య?
1) 6 2) 7 3) 8 4) 9

35. కింది వాటిలో ఇటాలియన్ రాజ కుటుంబం పాలించిన ప్రాంతం?
1) ఇటలీ దక్షిణ ప్రాంతం
2) ఇటలీ ఉత్తర ప్రాంతం
3) సార్డీనియా - పీడ్మాంట్
4) రోమ్

36. ఇటలీ మధ్య ప్రాంతాలు ఎవరి ఆధీనంలో ఉండేవి?
1) హబ్స్‌బర్గ్ 2) పోప్
3) బోర్బన్
4) ఇటాలియన్ రాజులు

37. యంగ్ ఇటలీని స్థాపించినది ఎవరు?
1) గారిబాల్డీ 2) మాజినీ
3) కపూర్ 4) బిస్మార్క్

38. ఇటలీ ఏకీకరణకు కృషిచేసిన సార్డీనియా పీడ్మాంట్ పాలకుడు?
1) విక్టర్ ఇమ్మాన్యుయేల్- 2
2) కపూర్
3) కైసర్ విలియం-1
4) ఫ్రెడరిక్ విలియం-4

39. ఇటలీ భూభాగాలను ఏకం చేసిన సార్డీనియా ప్రధాని?
1) ఇమ్మాన్యుయేల్ -2
2) కపూర్
3) గారిబాల్డీ
4) బిస్మార్క్

40. దక్షిణ ఇటలీ, సిసిలీలోని స్పానిష్ పాలకులను తరిమికొట్టినది?
1) విక్టర్ ఇమ్మాన్యుయేల్-2
2) కపూర్
3) గారిబాల్డీ 4) బిస్మార్క్

41. ఏకీకృత ఇటలీ మొదటి రాజు?
1) ఫ్రెడరిక్ విలియం-4
2) కపూర్
3) ఇమ్మాన్యుయేల్-2
4) గారిబాల్డీ

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-3 | 2-1 | 3-3 | 4-4 |
| 5-2 | 6-2 | 7-4 | 8-4 |
| 9-2 | 10-2 | 11-2 | 12-2 |
| 13-2 | 14-2 | 15-2 | 16-3 |
| 17-3 | 18-4 | 19-4 | 20-1 |
| 21-1 | 22-3 | 23-4 | 24-1 |
| 25-3 | 26-3 | 27-1 | 28-3 |
| 29-4 | 30-2 | 31-1 | 32-3 |
| 33-1 | 34-2 | 35-3 | 36-2 |
| 37-2 | 38-1 | 39-2 | 40-3 |
| 41-3 | | | |

1. క్రీ.శ. 400కు ముందు యూరప్‌ను నియంత్రించినవారు?
1) జర్మన్లు 2) రోమన్లు
3) డచ్ 4) స్పానిష్

2. యూరప్‌లో రోమన్ సామ్రాజ్య పతనం తర్వాత ఆధిపత్యం వహించినది ఎవరు?
1) ఫ్యూడలిజం 2) కమ్యూనిజం
3) సెక్యులరిజం 4) విజ్ఞానవాదం

3. ఫ్యూడల్ సమాజంలో అధికారం ఎవరి చేతిలో ఉంటుంది?
1) రాజులు 2) మతాధికారులు
3) సైనిక భూస్వాములు
4) వ్యాపారులు

4. రోమన్ సామ్రాజ్యం పతనమైన కాలం?
1) క్రీ.శ. 300 2) క్రీ.పూ. 300
3) క్రీ.పూ. 400 4) క్రీ.శ..400

5. ఫ్యూడల్ సమాజ లక్షణం?
1) రాజకీయాధికారం భూస్వాముల ఆధీనంలో ఉంటుంది
2) రైతుల్లో అధికులు కట్టుబానిసలు
3) రోమన్ క్యాథలిక్ చర్చి ప్రజలను అధికంగా మోసం చేసేది
4) పైవన్నీ

6. ఇంగ్లండ్‌లో కట్టు బానిసత్వం అమలు రద్దయిన సంవత్సరం?
1) 1281 2) 1381
3) 1481 4) 1581

7. యూరప్‌లో ఏ సంవత్సరం తర్వాత భూస్వాములు చర్చి నియంత్రణపై ప్రజలు ఎదురుతిరిగారు?
1) క్రీ.శ.300 2) క్రీ.శ.900
3) క్రీ.శ.1000 4) క్రీ.శ.1300

8. యూరప్ చరిత్రలో మధ్యయుగం?
1) 1300-1800
2) 400-1000
3) 300-800 4) 400-1300

9. యూరప్‌లో ఆధునిక యుగం తొలి దశ?
1) 1000-1500
2) 1000-1600
3) 1300-1800 4) 1500-1800

10. జర్మనీలో అత్యంత తీవ్రంగా ప్రొటెస్టెంట్ సంస్కరణ ఉద్యమాన్ని నడిపినది?
1) అనాబాప్టిస్టులు 2) జెసూటులు
3) లూథరన్లు 4) హ్యూజినాట్‌లు

11. 30 వేల మంది అనాబాప్టిస్టులను సజీవ దహనం చేసిన రోమన్ చక్రవర్తి?
1) 2వ చార్లెస్ 2) 3వ చార్లెస్
3) 4వ చార్లెస్ 4) 5వ చార్లెస్

12. యూరప్‌లో మధ్యయుగంలో మనుషుల ఆలోచనలను నియంత్రించినవారు?
1) భూస్వామి 2) చర్చి
3) సాహిత్యం 4) విజ్ఞానం

13. కింది వారిలో రేఖాగణిత శాస్త్రవేత్త
1) ప్లేటో 2) అరిస్టాటిల్
3) పైథాగరస్ 4) సోక్రటీస్

14. కింది వారిలో తార్కిక ఆలోచనలను ప్రోత్సహించినది?
1) ప్లేటో 2) అరిస్టాటిల్
3) పైథాగరస్ 4) సోక్రటీస్

15. కిందివాటిలో ఇటలీకి చెందిన గణరాజ్యాలు
1) ఫ్లోరెన్స్ 2) వెనిస్
3) రోమ్ 4) 1, 2

16. వెనిస్, జెనీవా నగరాల్లో గల ప్రత్యేక పరిస్థితి
1) మతగురువులు రాజకీయ జోక్యం చేసేవారు కాదు
2) ఫ్యూడల్ భూస్వాములు లేరు
3) ధనిక వ్యాపారులు, బ్యాంకర్లు చురుకుగా ఉండేవారు
4) పైవన్నీ

17. కింది వారిలో చర్చికి సంబంధం లేనివారు?
1) బిషప్ 2) కార్డినల్
3) పోప్ 4) సెర్ఫ్

18. యూరప్‌లో మానవతావాదులు అభ్యసించిన సాహిత్యం?
1) ఇంగ్లిష్ 2) లాటిన్
3) స్పానిష్ 4) అరబిక్

19. మానవతావాదుల దృష్టిలో ముఖ్యమైన శాస్త్రం?
1) అర్థశాస్త్రం 2) ప్రకృతి శాస్త్రం
3) విజ్ఞాన శాస్త్రం, ప్రకృతి శాస్త్రం
4) మతధర్మశాస్త్రం

20. ఒట్టోమాన్ సామ్రాజ్యం కాన్‌స్టాంటినోపుల్‌ను కూలదోసిన సంవత్సరం?
1) 1450 2) 1483
3) 1453 4) 1494

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-2 | 2-1 | 3-3 | 4-4 |
| 5-4 | 6-2 | 7-4 | 8-4 |
| 9-3 | 10-1 | 11-4 | 12-2 |
| 13-3 | 14-2 | 15-4 | 16-4 |
| 17-4 | 18-2 | 19-3 | 20-3 |

ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..